క్లుప్తంగా

ప్రచారాలు.. సమావేశాలు..

ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలి

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణ ఉద్యమకారులను తగిన ప్రాధాన్యత ఇవ్వాలని 1969 తొలి తెలంగాణ ఉద్యమకారుల జిల్లా సమితి కోరింది. మంగళవారం ఖమ్మంలోని సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు అర్వపల్లి సుధాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన తమను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో తగిన విధంగా గుర్తించడం పట్ల ఖమ్మం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరావుకు తమ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో చైర్మన్ ఎర్నేని రామారావు, ఉపాధ్యక్షులు మారం రాజురాధాకృష్ణారావు, పొదిల వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి కల్వకుంట్ల హనుమంతరావు, సభ్యులు మనోహర్, మోహన్‌రావు, కృష్ణమూర్తి, యూసుఫ్ పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థి..

కామేపల్లి: ఇల్లెందు సీపీఎం అభ్యర్థి దుగ్గి కృష్ణ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కామేపల్లి క్రాస్ రోడ్డులోని ఓ హోటల్ వద్ద మంచూరియా చేసి వినూత్న రీతిలో ఓటర్లను ఆకర్షించారు.

బీఆర్ఎస్ మాయమాటలతో మోసపోకండి

ఖమ్మం మామిళ్లగూడెం: బీఆర్ఎస్ మాయమాటలతో మోసం చేస్తుందని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని ఏపీఎస్ఐడీసీ మాజీ డైరెక్టర్, రైతు ఆత్మహత్యల నివారణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జంజిరాల రాజేశ్ కోరారు. మంగళవారం కస్బాబజార్‌లోని తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుపేదలకు తెల్లరేషన్‌కార్డు ఇవ్వలేని బీఆర్ఎస్, గెలిచిన తరువాత సన్నబియ్యం ఇస్తారా అన్నారు. జలగం వెంగళరావు లేనిలోటును తుమ్మల తీరుస్తున్నారని, అవినీతి పాలనను పారదోలి, అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు.

దళిత ద్రోహి..

కూసుమంచి: 125 అడుగుల అంబేడ్కర విగ్రహం పెట్టి తెలంగాణలో దళితులను 125 అడుగుల లోతున పాతిపెట్టిన దళిత ద్రోహి కేసీఆర్ అని కాంగ్రెస్ నాయకుడు పి.రవి అన్నారు. మంగళవారం కూసుమంచిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితులందరూ పాలేరులో శ్రీనివాసరెడ్డి గెలుపునకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నాయకులు బొడ్డు బొందయ్య, కొండా శ్రీనివాస్, కలీం భిక్షంనాయక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను నమ్మొద్దు

కామేపల్లి: కాంగ్రెస్ హామీలను నమ్మి ఎవ్వరూ మోసపోవద్దని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు ధనియాకుల హన్మంతరావు పేర్కొన్నారు. మంగళవారం బాసిత్‌నగర్ గ్రామానికి చెందిన తేజావత్ రాందాస్ ఆధ్వర్యాన పలువురు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియను గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా హరిప్రియ విజయాన్ని కాంక్షిస్తూ జెడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో యలమద్ది అప్పారావు, కీసర విష్ణువర్ధన్‌రెడ్డి, సూర్య, రాందాస్, లాలు, శ్రీనివాసరావు, మంగు, లాల్‌సింగ్, శివ, శంకర్, వంశీ, భానుప్రసాద్ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టాలి..



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న పువ్వాడ అజయ్‌కుమార్



ఖమ్మంఅర్బన్: మహిళలతో కలిసి నృత్యం చేస్తున్న పువ్వాడ

ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మంమయూరిసెంటర్/ ఖమ్మంఅర్బన్: అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం నగరంలోని పలు డివిజన్లలో నిర్వహించిన ఇంటింటి ప్రచారం, బుర్హాన్‌పురంలో ముదిరాజ్ సంఘం, ఏఎంసీ చైర్‌పర్సన్ దోరేపల్లి శ్వేత, 53వ డివిజన్‌లో కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, 22వ డివిజన్‌లో పీస్ కమిటీ చైర్మన్ పల్లా రాజశేఖర్, శ్రీరాంహిల్స్‌లో వర్తక సంఘం అధ్యక్షుడు చిన్ని కృష్ణారావుల ఆధ్వర్యాన నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనాల్లో ఆయన మాట్లాడారు. ప్రజలు తనకు ఇచ్చిన అవకాశంతో ఎమ్మెల్యేగా, మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఖమ్మంను తెలంగాణలోనే ది బెస్ట్ సిటీగా తీర్చిదిద్దానన్నారు. మీ ఇంటిముందు జరిగిన అభివృద్ధి, రాబోయే రోజుల్లో జరగే అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందరికి అందేలా కృషి చేశానని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, అనంత రామయ్య, ప్రతాపనేని నర్సింహారావు, కిషోర్ బాబు, పిట్టల నాగేశ్వరరావు, అమరగాని వెంకన్న, మేదరమెట్ల స్వరూపరాణి, పల్లా రోజ్‌లీన, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, అమరగాని వెంకన్న, అల్లం దుర్గా రావు, షకీన, సిద్దాసాహెబ్,కొనకంచి ప్రసాద్, సంజీవరావు, మెంతుల శ్రీశైలం, నకిరికంటి సతీష్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రజక సంఘం మద్దతు..

ఖమ్మం రాపర్తినగర్: పువ్వాడ అజయ్‌కుమార్‌కు రజక సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు డీసీఎంఎస్ డైరెక్టర్, బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు జక్కుల లక్ష్మయ్య, రజక సంఘం జిల్లా కన్వీనర్ రేగళ్ళ సీతారాములు, జిల్లా నాయకుడు రేగళ్ళ కొండలు తెలిపారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తోందని, 250 యూనిట్ల ఉచిత కరెంటు, ఒక్కో కుటుంబానికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం చేసిందన్నారు. నాయకులు జక్కుల వెంకటరమణ, పిల్లుట్ల కృష్ణ, గోలి రామారావు, వట్టికోట అప్పారావు, కొత్తపల్లి రమేశ్ పాల్గొన్నారు.

అప్పుల రాష్ట్రంగా మార్చిన కేసీఆర్..



ఖమ్మంరూరల్: మాట్లాడుతున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి

పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మంరూరల్/తిరుమలాయపాలెం: తెలంగాణ ప్రజలు ఎంతో నమ్మకంతో కేసీఆర్‌ను రెండుసార్లు సీఎంగా గెలిపిస్తే రూ. 5లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా తెలంగాణాగా మార్చారని, ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా మాయమాటలతో మీముందుకు వస్తున్న కేసీఆర్‌ను ఈ ఎన్నికల్లో ఇంటికి పంపించాలని పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మంరూరల్, తిరుమలాయపాలెం మండలాల్లోని పలు గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో కార్యకర్తలు, ప్రజలు ఎంతో నమ్మకంతో కష్టపడి ఎమ్మెల్యేగా గెలిపిస్తే తన స్వార్థం కోసం మూడు నెలల్లోనే అభివృద్ధి పేరుతో అధికార బీఆర్ఎస్‌లో మారి గత ఐదేళ్లుగా నయాపైసా అభివృద్ధి చేయకపోగా తిరిగి మాయమాటలతో ఓట్ల కోసం వస్తున్నారని విమర్శించారు. కనీసం పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, కొత్త రేషన్‌కార్డులు, దళితబంధు ఎంతమందికి ఇచ్చారో వారికే తెలియాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యస్థాపనకు, ప్రజాపరిపాలన కోసం ప్రజలు భాగస్వాములై హస్తం గురుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాగా, తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు ఎంపీటీసీ కరుణ మంగళవారం పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు, మద్ది శ్రీనివాసరెడ్డి, రామసహాయం నరేష్‌రెడ్డి, రామడుగు ప్రభాకర్‌రావు, ఆర్.చరణ్‌రెడ్డి, రఘు, సీపీఐ నాయకులు దండి సురేశ్,మిడకంటి చినవెంకటరెడ్డి పాల్గొన్నారు.



నేలకొండపల్లి: బైక్ ర్యాలీలో ప్రసాదరెడ్డి, నాయకులు

భారీ మోటార్ సైకిల్ ర్యాలీ..

నేలకొండపల్లి/ఖమ్మంరూరల్: పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ నేలకొండపల్లి, ఖమ్మంరూరల్ మండలాల్లోని పలు గ్రామాల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కాగా ఈ ర్యాలీలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాదరెడ్డి అగ్రభాగానా నిలిచి కార్యకర్తలను ఉత్సాహపరిచి మాట్లాడారు. తెలంగాణలో 80 స్థానాలతో కాంగ్రెస్ గెలుపు ఎప్పుడో ఖాయమైందని, బీఆర్ఎస్ నాయకుల అరచకాలు ఈ నెల 30తో తెరపడుతుందని అన్నారు. ఈ ర్యాలీలో ఎంపీపీ వజ్జా రమ్య, కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేశ్, నెల్లూరి భద్రయ్య, మైశా శంకర్, వంగవీటి నాగేశ్వరరావు, వెన్నపూసల సీతారాములు, కుక్కల హనుమంతరావు, నాగటి ఉపేందర్, కృష్ణయ్య, హుస్సేన్, బచ్చలకూరి నాగరాజు, కడియాల నరేశ్, పెద్దపాక సైదులు, మరికంటి రమేశ్,పాకనాటి కన్నారెడ్డి, సైదిరెడ్డి పాల్గొన్నారు.

పాలేరులో గెలుపు నాదే..



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కందాళ



తిరుమలాయపాలెం: దివ్యాంగుడితో మాట్లాడుతున్న కందాళ ఉపేందర్‌రెడ్డి

పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి

ఖమ్మంరూరల్: పాలేరు ప్రజల ఆశీర్వాదంతో తానే గెలవబోతున్నానని పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం సాయి గణేశ్‌నగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొందరు ధనబలంతో గెలవాలని చూస్తున్నారని, అలాంటి వారికి పాలేరు ప్రజలు చెక్ పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఏగ్రామం ఎక్కడ ఉందో తెలియని వాళ్లు ఈరోజు ఓట్లు అడుగుతున్నారని, తన మీద పోటీ చేసే వ్యక్తి ఎవరికి అందుబాటులో ఉండే వారు కాదన్నారు. తన రాజకీయ జీవితంలో ఎన్నడూ అబద్ధం చెప్పలేదని, తాను చేసిన పనుల్లో కమీషన్ తీసుకున్నట్లు రుజువు చేస్తే పోటీ నుంచి తప్పుకుంటానని చెప్పారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, పాలేరులో మొత్తం దళితులందరికీ రాబోయే కాలంలో దళితబంధు అమలు చేస్తామని తెలిపారు. ప్రజలను నమ్ముకున్న వ్యక్తిని తానని, మరో అవకాశం ఇవ్వడానికి ప్రజలు రెడీగా ఉన్నారని తెలిపారు. మున్నేరు రిటైనింగ్ వాల్‌కు రూ.700 కోట్లు నిధులతో వాల్ నిర్మిస్తామని, బైపాస్‌రోడ్‌ను నాలుగులేన్ల రహదారిగా మార్చాలని ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. అదే విధంగా ప్రతిష్టాత్మకమైన జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల, నర్సింగ్ కళాశాలను సీఎం కేసీఆర్ సహకారంతో మంజూరు చేయించినట్లు తెలిపారు. పరిస్థితులకు, అవసరాలకు అనుగుణంగా పాలేరును అభివృద్ధి చేస్తున్నట్లు, సీతారామ ప్రాజెక్ట్ ద్వారా త్వరలోనే పాలేరుకు సాగునీరు అందిస్తామని, దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రెండు పంటలు పండుతాయని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు జీవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మరోమారు దీవించండి..

నేలకొండపల్లి/తిరుమలాయపాలెం: పాలేరు ఎమ్మెల్యేగా మరోమారు దీవించాలని కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నేలకొండపల్లి మండలంలోని ముజ్జుగూడెం, తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామాల్లో నిర్వహించిన ప్రచారాల్లో ఆయన మాట్లాడారు. అభివృద్ధిని కోరుకునే వారు బీఆర్ఎస్‌ను గెలిపించాలని, అందుబాటులో ఉండే తనను ఆశ్వీరదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'తమ్మినేని' గెలుపునకు ర్యాలీ..



ర్యాలీ తీస్తున్న పార్టీ శ్రేణులు


తిరుమలాయపాలెం/ఖమ్మంరూరల్: పాలేరు సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ తిరుమలాయపాలెం మండలంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించగా.. ఖమ్మంరూరల్ మండలంలో పార్టీ శ్రేణులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, సీపీఎం నాయకుడు వి.సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి తమ్మినేనిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. నాయకులు జియావుద్దీన్, స్వామి, వెంకటేశ్, సంఘమిత్ర, వెంకట్రావు, పెదవెంకటరెడ్డి, నాగమణి, వీరమ్మ, పుష్ప, మురళి, మహేందర్ పాల్గొన్నారు.

'కోరం' విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం..

కామేపల్లి: ఇల్లెందు కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య విజయాన్ని కాంక్షిస్తూ మండల వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేశారు. మంగళవారం ఊట్కూర్‌లో ఏపూరి మహేందర్, తాళ్లగూడెంలో నల్లమోతు లక్ష్మయ్య ఆధ్వర్యాన మహిళలు ఇంటింటికి తిరిగి బొట్టు పెట్టి హస్తం గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి, నాయకులు ఏపూరి హేమమాలిని, సులోచన, దొడ్డి గర్ల సుందరం, షేక్ మదార్‌సాహెబ్, సీపీఐ నాయకురాలు ఏపూరి లతాదేవి తదితరులు పాల్గొన్నారు.



ఊట్కూర్‌లో కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం



అయ్యప్ప పడిపూజ

కామేపల్లి: కెప్టెన్‌బంజర గ్రామంలో సోమవారం రాత్రి అయ్యప్ప మాలధారులు పడిపూజ నిర్వహించారు. గ్రామానికి చెందిన ఆరెం రవి ఆధ్వర్యాన నిర్వహించిన ఈ పూజా కార్యక్రమానికి మాలధారులు పాల్గొని పూజలు, భజనలు చేశాక నిప్పులపై నడిచారు.

సీనియర్ సిటిజన్ల వన సమారాధన

ఖమ్మం మామిళ్లగూడెం: కార్తీక మాసాన్ని పురస్కరించుకొని సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్, రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం కాళ్ల రామారావు మామిడితోటలో వనసమారాధన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి కుటుంబాల పెద్దలు, పిల్లలు హాజరై సందడి సందడిగా గడిపి సమపంక్తి భోజనాలు చేశారు. సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్స్ అధ్యక్షుడు, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ చంద్రమోహన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆర్.రవీందర్‌రావు, సాదినేని జనార్దన్‌రావు, సత్యనారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, గణపతిరాజు, గట్టు మోహన్, గోవర్ధన్, కృష్ణమూర్తి, ఉపేందర్‌రెడ్డి, డాక్టర్ విజయలక్ష్మి, పుల్లారావు, ఎండీ గౌస్, పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటేయండి

నేలకొండపల్లి: రేపు(గురువారం) జరగనున్న పోలింగ్ ప్రక్రియలో ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఎస్సై బి.సతీశ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఓటు హక్కు వినియోగంపై పోలీసులు కవాతు నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసులు పాల్గొన్నారు.

